

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 06 జూన్ 2025

పేజీలు 8


## సబ్-రిజిస్ట్రార్..

# నా మాటే శాసనం

- నంద్యాలలో ఐదు నెలలుగా ఇంఛార్జీల పాలన
- నంద్యాల సబ్ రిజిస్ట్రార్ భర్తీకి అసోషియేషన్ అనుమతి తప్పనిసరా..!
- సబ్ రిజిస్ట్రార్ల భర్తీలో చక్రం తిప్పుతున్నది ఎవరూ..!
- నంద్యాలకు వచ్చేందుకు పలువురి ఆసక్తి
- నంద్యాల నాది..ఎవరు వస్తారో చూస్తా అంటున్న ఓ సబ్ రిజిస్ట్రార్
- వివాదాలకు కేరాఫ్ ఆ సబ్ రిజిస్ట్రార్
- ఇప్పటికే సస్పెన్షన్ వేటు.. తాజాగా పోస్టింగ్
- నంద్యాల సబ్ రిజిస్ట్రార్ భర్తీ ఉన్నతాధికారులకు సాధ్యమేనా..!

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను ఓ సబ్ రిజిస్టర్ శాసిస్తున్నారు. ఆయన మాటే ఆ శాఖలో శాసనంగా మారినట్లుగా కనిపిస్తోంది. జిల్లా కేంద్రంలోని నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఐదు నెలలుగా ఇంచార్జిల పాలన కొనసాగుతోంది.. నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చేందుకు పలువురు సబ్ రిజిస్టర్‌లు ఆసక్తి కనబరుస్తున్నా ఆ సబ్ రిజిస్టర్ కరుణ తప్పనిసరి అయినట్లుగా ప్రచారం సాగుతోంది. సబ్ రిజిస్టర్ల రాష్ట్ర అసోసియేషన్‌లో చక్రం తిప్పుతున్న సబ్ రిజిస్టర్ ఒకరు నంద్యాల సబ్ రిజిస్టర్‌గా వచ్చేందుకు రాష్ట్ర, జోనల్ స్థాయిలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నంద్యాల నాది.. నంద్యాలకు ఎవరు వస్తారో చూస్తానని

మిగతా 2లో




నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గిద్దామని, చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందా మని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్లా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. జిల్లా కేంద్రాలైన కర్నూలు, నంద్యాలల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. నంద్యాలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లా కలెక్టర్లురంజాత్‌బాష,రాజకుమారి గణియా, పత్తికొండ, కోడుమూరు ఎమ్మెల్యేలు కెఇ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరిలతో పాటు ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఇతర అధికారులు మొక్కలు

మిగతా 2లో

- ఉమ్మడి జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- అనేక చోట్ల మొక్కలు నాటినప్రజాప్రతినిధులు, అధికారులు
- ప్లాస్టిక్ తగ్గించుకోకపోతే ప్రమాదమని హెచ్చరిక




## ప్లాస్టిక్ వినియోగం తగ్గిదాం..

# చెట్లు నాటుదాం



అధికారులతో కలిసి చెట్లు నాటుతున్న కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ కుమార్,



అధికారులతో కలిసి చెట్లు నాటుతున్న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## నేటి నుండి

# మెగా డిఎస్‌సి పరీక్షలు

- మూడు సెషన్లలో పరీక్షల నిర్వహణ
- ఏర్పాట్లు పూర్తి చేసిఇన అధికారులు



విద్యార్థులు పరీక్షలు రాస్తున్న (ఫైల్‌ఫోటో)

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిర్వహిస్తున్న మెగా డిఎస్‌సి ద్వారా నిర్వహించనున్న ఉపాధ్యాయ పోస్టుల పరీక్షలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్ శామ్యూల్ పాల్ తెలిపారు. జూన్ 6, 2025నుంచి జూన్ 30 వరకు 23రోజుల పాటు జరుగనున్నాయని తెలిపారు. పరీక్షలో మొదటి సెషన్ ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి

మిగతా 2లో

# జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలి

- కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో మత్తు పదార్ధాల సాగు, రవాణా వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలని కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు,రవాణా, నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకంపై

మిగతా 2లో

## కోవిడ్ వైరస్

# ప్రాణాంతకమైనది కాదు..



హెచ్ఓడిలతో మాట్లాడుతున్న ఇంచార్జ్ సూపరింటెండెంట్ శ్రీరాములు

# శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు 9,446 క్యూసెక్కుల నీరు వచ్చి చేరగా డ్యామ్ నీటిమట్టం 835.50 అడుగులకు చేరుకుంది.గడిచిన 24 గంటల వ్యవధిలో జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 1,875 క్యూసెక్కులన్నిటిని వినియోగించుకొని 0.906 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి,తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 1,856 క్యూసెక్కుల నీటిని ఉపయోగించు కొని 0.842 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.అలాగే మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల

మిగతా 2లో

# ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటాలి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. గురు వారం నగరంలోని మార్కెట్‌యార్డులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, ఉద్యోగులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న కార్యదర్శి జయలక్ష్మి

# మొక్కలు నాటడం మనందరి బాధ్యత


మొక్కను నాటుతున్న బిజెపి నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని బిజెపి రాష్ట్ర నాయకులు పోలంకి రామస్వామి, జిల్లా అధ్యక్షులు రామకృష్ణలు అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు నగరంలోని 'అంజనాద్రి వైట్ హౌస్'(ఆదర్శ నగర్, బికె సింగ్ విల్లాస్ పక్కన, నంద్యాల చెక్‌పోస్టు) దగ్గర చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్టు ఎంతో అవసరమని కావున ప్రతిఒక్కరు ఒక చెట్టును నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ నాగేశ్వరరావు, రాష్ట్ర బిసి నాయకులు అరబోలు చంద్రశేఖర్ పూసల పాల్గొన్నారు.

# పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి బురుజు సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ నగరంలో ఇబ్బడి ముబ్బడిగా కట్టడాలు ఉన్నాయన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండడం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్‌లు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఆర్‌ఐలు రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


సర్వేలో పాల్గొన్న అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ

# రేషన్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రేషన్ షాపులు వార్డు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రేషన్ డెలివరీ చేసే వాహనాలను ప్రభుత్వం రద్దు చేసిందని, రేషన్ షాపులను వార్డు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. వార్డుల్లోని ప్రజలకు రేషన్ డెలివరీ వాహనాలు నెల నెల వార్డుల్లోకే వచ్చి వేసేవారని, ఈ నెల రేషన్ వాహనాలు రద్దు కావడంతో ప్రజలు వాహనాలు వార్డుల్లోకే వస్తాయని ఎదురు చూస్తున్నారని, వాహనాలు రద్దు చేసిన విషయం రెవెన్యూ అధికారులు కానీ, రేషన్ డీలర్లు కానీ వార్డుల్లో ప్రచారం చేసి ప్రజలకు వివరించడం లేదని అన్నారు. వార్డు ప్రజలు వాహనాల కోసం ఎదురు చూడడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై ప్రజలకు తెలియజేసి రేషన్ షాపుల వద్దకే వచ్చేలా చూడాలని కోరారు. అలాగే వార్డు ప్రజలకు దగ్గరలోనే రేషన్ షాపులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘర్షణలకు దూరంగా ఉంటే.. మీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి


వేముగోడు గ్రామస్థులతో మట్లాడుతున్న డీఎస్సీ ఉపేంద్రబాబు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఎవరి కుటుంబాల సభ్యులు ఘర్షణలకు దూరంగా ఉంటారో వారు ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు, సీఐ విజయ భాస్కర్ అన్నారు. వారు వేముగోడు గ్రామంలో పర్యటించారు. రాత్రి బస ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుస కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు సఖ్యతతో అందరు కలిసిమెలసి ఉండాలని సూచించారు. గొడవలకు దూరంగా ఉండాలని ఎటువంటి నేరాలకు పాల్పడరాదన్నారు. మహిళలకు, పిల్లలకు సంబందించిన నేరాలకు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని మద్యం తాగు రోడ్డులో వాహనాలు నడపరాదన్నారు. ప్రమాదాలు జరిగితే ఆ కుంటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి వీదిన పడాల్సి వస్తుందని అందుచేత ముందు చూపుతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యం కోసం వెళ్తూ ..ఆగిన ఊపిరి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** మరి కొద్ది ఘడియాలలో మృత్యువు కబళించి వేస్తుందని ఊహించలేకపోయాడు ఆ యువకుడు. వైద్యంకోసం వెళ్తూ ఊహించని రీతిలో మృత్యువు కౌగిట్లో వెలుగోడు యువకుడు బంధి అయిన సంఘటన గురువారం బండి ఆత్మకూరులో చోటుచేసుకుంది. బంధువులు అందించిన వివరాలు మేరకు వెలువలు గ్రామానికి చెందిన


మృతి చెందిన హుస్సేన్ భాష (33)

హుసేన్ భాషా (33) వెలుగోడు లోనిగాంధీనగర్‌లో పాత ఇనుమువ్యాపారం చేస్తుండే వాడని, గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడేవాడని తెలిపారు. గురువారం ఉదయం ఇంట్లోపడిపోవడంతో కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం నంద్యాలకు తరలించారు. అప్పటివరకు ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని బండి ఆత్మకూరు గ్రామానికి సమీపించే సమయానికి మృతుడు హుస్సేన్ భాష శరీరంలో ఎలాంటి కదలికలు లేకపోవడంతో కుటుంబీకులు ఆందోళన చెంది స్థానిక బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యాధికారిని డాక్టర్ సవితహుస్సేన్ భాషను పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనతో ఆస్పత్రిలో విషాద ఛాయలు అలుముకున్నాయి అప్పటివరకు తమతో ఉన్న హుస్సేన్ భాష చనిపోయాడు అన్న విషయాన్ని జీర్ణించుకోలేక అన్నదమ్ములు కన్నీటి పర్యంతమయ్యారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఈ నెల 12న వైయస్ షర్మిల రెడ్డి నంద్యాల పర్యటనను విజయవంతం చేయండి..నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 12వ తేదీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి నంద్యాల పర్యటనను వస్తున్న సందర్భంగా నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్ గురువారం నంద్యాల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో నంద్యాల నియోజకవర్గం కోఆర్డినేటర్ చాకలి పుల్లయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాలక్ష్మీనరసింహయాదవ్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి హాజరవుతారని, ఈ సమావేశం ఉదయం 9 గంటలకు నంద్యాల పట్టణములో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా కొత్త సూరజ్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించబడుతుందని కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరు కూడా తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆంధ్రప్రదేశ్ లో కూటమీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, రాష్ట్రములో రైతులు, పేదలు, నిరుద్యోగులు, సామాన్య మధ్య తరగతి వాళ్ళు,



ఉద్యోగులు అనేక మంది ఇబ్బందులకు గురి అవుతున్నారని, వీరి సమస్యలను పరిష్కరించడములో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ఈ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడానికి పిసి సి అధ్యక్షురాలు జిల్లాలపర్యటన చేపట్టిందని అందులోభాగంగా కార్యకర్తలను సిద్ధం చేయడానికి,వారికి భరోసా ఇవ్వడానికి జిల్లా కార్యవర్గ సమావేశాలకు హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రియాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ రజాక్ వలి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వై డి ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాబోల్ సలాం జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ భాయ్ నంద్యాల మండల అధ్యక్షులు బిలాల్ నంద్యాల పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# పని గంటలు పెంపుదల దుర్మార్గం..సిపిఎం

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా జూల్కె 9న యావత్ కార్మికవర్గం దేశవ్యాపితంగా సమ్మెకు సన్నద్ధమవుతున్న దశలో మన రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సిపియం పార్టీ ఆళ్లగడ్డ ఏరియా కమిటీగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామ చంద్రుడు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. 8 గంటల పని కోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకమని, కార్మికులకు ద్రోహం చేయడమే అన్నారు. కార్మికుల రక్తమాంసాలు హరించి వేసికార్పొరేట్‌లకు ఇబ్బడిముబ్బడిగా లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని విమర్శించారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో ఏఐ విస్తరించి మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణమని,పైగా కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. ఒకవైపు ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నదన్నారు. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివృద్ధి నిరోధకమైందన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్‌ను, దాని అనుబంధ రూల్స్‌ను ఉపసంహరించుకోవాలని, పనిగంటలకు పెంపు విధానం రద్దు చేయాలని సిపియం పార్టీగా కోరుతున్నామని, దీనికి వ్యతిరేకంగా జూల్కె 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలోజరగనున్న జాతీయ సమ్మెకు సిపియం పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నదనీ,యావత్ కార్మికవర్గం ఐక్యంగా ఈ దాడిని ప్రతిఘటించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నధని తెలిపారు.

# స్వచ్ఛ హరితంధ్రా కోసం అడుగు వేద్దాం

**-ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** స్వచ్ఛ హరితంధ్రకోసం అడుగు వేయాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు గురువారంప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగామాజీ విజయ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి ఆధ్వర్యంలోమండలపరిధిలోని డబ్బ్యా కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు నంద్యాల జిల్లా వైద్యాధికారి ఆర్ వెంకటరమణ పరిపాలన అధికారి బి, భరత్ కుమార్ డబ్బ్యా కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నేగల ఊసేని ఆధ్వర్యంలో మహానంది నర్సరీ నుండి జామ, నేరేడు, సీతాఫలం, కానుగ, చింత మొదలగు సుమారు 200పైన మొక్కలు తీసుకొని వచ్చి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణములో నాటడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లు నాటలని అన్నారు మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు పీహెచ్ సి డాక్టర్ నేగల ఊసేని మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు అశోకుడిని ఆదర్శంగా తీసుకొని వారానికి ప్రతిఒక్కరు పది మొక్కలు నాటి భావి తరాలకు పచ్చదనం అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ రోజు ప్రారంభించడం జరిగింది అని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి హరితంధ్రప్రదేశ్ స్థాపనకు కృషి చేయాలనీ జిల్లా అధికారులు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆర్ వెంకట రమణ, పరిపాలన అధికారి బి భరత్ కుమార్, విజయ మిల్క్ డైరీ మాజీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి, డబ్బ్యా కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిడాక్టర్‌నేగలఊసేని, సీనియర్ అసిస్టెంట్ జి చిన్నయ్య, సూపర్ వైజర్ భాగ్యమ్మ,మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .



# పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి

**:- ప్రైమో పాలీ ప్యాక్ ఇండస్ట్రీని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**:- పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత :- పూడిచెర్లలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే**


పూడిచెర్లలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలతో పాటు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఏపిఐఐసిఎంఎస్ ఎంఈ ఇండస్ట్రీయల్ పార్కు నందు ప్రైమో పాలి ప్యాక్ ఇండస్ట్రీని గురువారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మల్టీకలర్ ప్రింటింగ్ ఫ్లెక్సిబుల్ ప్రాక్టీసింగ్ ఇండస్ట్రీ ద్వారా 50నుంచి 100మంది దాకా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, 5.18ఎకరాల విస్తీర్ణంలో రూ.6.5కోట్లతో సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని ఏడాదికి రూ.15 నుంచి రూ.20కోట్ల టర్న్ అవర్ ఉంటుందని తెలిపారు. అనంతరం పూడిచెర్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా నేటి యాజమాన్య సంస్థ ఆద్వర్యంలో మొక్కలు ఎమ్మెల్యే నాటారు. వాతావరణం బాగుంటే ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఏపిఓ మద్దేశ్వరమ్మ, టిడిపి నాయకులు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, గోవిందరెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, శివుడు, సూర రాజన్న, ఉపాధి హామీ సిబ్బంది, నీటి యాజమాన్య సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి**


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మానవళి మనగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎల్లమ్మ బీడు ప్రాంతంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పచ్చని మొక్కలు నాటడం ద్వారా ఆర్యకరమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. భావితరాలు బాగుండాలంటే నేటితరం మొక్కలు నాటాలన్నారు. ఖాళీ ప్రదే శాల్లో, ప్రతిచోట మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, డి.ఈ.ఈ. నీరజ, రాజు నాయక్, ఏ.ఈ. శరత్ చంద్ర, మదన్ కుమార్, టి. పి. ఓ. రాజేష్, మెప్మా సిబ్బంది జయ వర్ధన్, టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కోతిరాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మనం మన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాతావరణంలో మార్పులు, కాలుష్యం గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు చెట్లను నాటాలన్నారు. చెట్లు నాటడం వలన మంచి వర్షాలు కురుస్తాయన్నారు. పర్యావరణం నుండి భూమని కాపాడుకునేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే సరైన మార్గమన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరారు. ఆశోకుడు తరువాత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అత్యధికంగా చెట్లను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాడని, చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలని,భావితరాల కోసం ప్రతి ఒక్కరు వారానికి కనీసం10 మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది నాగేష్, శ్రీనివాసులు గౌడ్, హద్యానంయ్యా, లాలప్ప, ఆది నారాయణ, నారాయణ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత వ్యాపారవేత్తగా ఎదగాలి


ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** నేటి యువతవ్యాపారవేత్తగా ఎదిగి అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గాంధీ నగర్ లో మల్లెల జీవన్ సుశీల్, గీతాంజలిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాతృశ్రీ మెడికల్ సర్జికల్ ఏజెన్సీని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూయువత వ్యాపార రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ముందుకు సాగాలన్నారు. ఇందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, మల్లెల ఆల్ ఫ్రైడ్ రాజు, డాక్టర్లు బాలాజీ, బాలయ్య, ఆనందరావ్, మల్లెల గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# షిరిడీ సాయి బాబాను దర్శించుకున్న జిల్లా ఎస్పీ





**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** డోన్‌పట్టణంలోని షిర్డీ సాయి ఆలయంలో సాయి బాబాను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గురువారం దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన ఎస్పీ కు ఆలయ కమిటీ అధ్యక్షుడు,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎస్పీ కు తీర్థప్రసాదాలు జ్ఞాపికను అందజేశారు. మొక్కలు నాటిన ఎస్పీ పర్యావరణ దినోత్సవ సందర్భంగా షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు .ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు ,సిఐలు ఇంతియాజ్ భాష, మోహన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, కందుకూరు పార్థ, కొండా సురేష్, ఆలా మల్లికార్జున్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు ధర్మారం గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడుదాం


మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం ఆదోని డీఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గృహం ముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మొక్కను నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలను నాటి ప్రాణ వాయువు అందరికీ అందేలా ముందు తరాలకు ఇబ్బంది కలుగకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని డీఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సీఐలు శ్రీరామ్, రాజశేఖర్ రెడ్డి, నల్లప్ప, రామలింగమయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో.. :** జూన్ ఐదవ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు శశిధర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అంటే 'చదువు పోరాడు' ఒక్కటేకాదని, సమాజ శ్రేయస్సు కోసం కూడా పాటుపడుతుందని స్పష్టం చేశారు. ఆస్తులు అంతస్తులు లేకున్నా బ్రతుకుతారేమో గాని ప్రాణవాయువు లేకుండా మాత్రం బ్రతకలేమన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వీరేష్, ఉత్తేట, మహేష్, రాజు, కార్తీక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

# టీడీపీలో చేరిన 80 కుటుంబాలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం పెద్దమరివీడు గ్రామానికి చెందిన 80 కుటంబాలు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, టీడీపీ నేతలు బీటీ లక్ష్మన్న, చిన్న నాగరాజుల అధ్యర్వంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే వారిని సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్న సేవలో

# హైకోర్టు న్యాయమూర్తి పూజలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి కుటుంబ సమేతంగా గురువారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు.దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా ఆలయ పీఆర్ఓ టి.శ్రీనివాసరావు శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**డోన్ మేజర్‌న్యూస్:** డోన్ పట్టణంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.66,73,834 విలువైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యంతో ఆస్పత్రుల్లో సొంత ఖర్చులతో చికిత్సలు చేయించుకొని ఆరోగ్యం బాగు కోసం ఖర్చు పెట్టారని అయితే ఎవరైతే బాధితులు సొంత ఖర్చులతో చికిత్స చేయించుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్కుల రూపంలో బాధ్యతలకు అందించడం సంతోషంగా ఉందన్నారు. టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు బాధితులు పాల్గొన్నారు.



# DSC (SGT) MODEL PAPER

91.నశించునది అను ఉత్పత్తి అర్థాన్ని ఇచ్చే పదాన్ని గుర్తించండి.
1. శరీరం 2. కాలం
3. నీరు 4. ఏదీకాదు

92.అత్యధికం అనే పదం ఏ సంధిని సూచిస్తుంది?
1. యడాగమ సంధి 2. యణాదేశ సంధి
3. త్రికసంధి 4. వృద్ధిసంధి

93.ఉజ్వలాంగి అనే పదము ఏ సమాసాన్ని సూచిస్తుంది?
1. షష్టి తత్పురుష సమాసం
2. చతుర్థీ తత్పురుష సమాసం
3. బహుబ్రీహి సమాసం
4. రూపక సమాసం



94. ఏ శతాబ్ది చివరలో 'కలియోగం' పేర ఏర్పడ్డ నృత్య బృందాలు కథాకళి నృత్య బృందాలు?
1. 16 2. 15 3. 17 4. 14

95. ఒడిస్సీ నృత్యం ఏ సంవత్సరం వరకు రంగస్థలం పైన ప్రదర్శించబడలేదు?
1. 1940 2. 1950
3. 1840 4. 1950

96. ఒడిస్సి నృత్యానికి సంబంధించి జయంతికా సంఘంలోని సభ్యులు కాని వారిని గుర్తించండి.
1. పంకజా చరనదాస్
2. దేబా ప్రసాద దాస్
3. మృణాళిని సారాభాయ్
4. కేలు చరణ్ మోహపాత్ర

97. హరికథ పుట్టిన రాష్ట్రం
1. కర్ణాటక 2. పంజాబ్
3. మహారాష్ట్ర 4. గుజరాత్

98. Meaning of word romp:
1. Play 2. Laid
3. Ruin 4. Paid

99.Penny said, "do you really want it son?" Change into reported speech :
1. Penny said to his son if he really wanted it.
2. Penny told that his son if he really wanted it.
3. Penny asked his son if he really wanted it.
4. Penny says that his son is really wanted it.

100.In the given below options which sentence is belongs to "Instrasitive Verb"?
1. He picked it up
2. He lowered his fingers slowly into the milk.
3. I walked all day
4. The fawn followed him.

101. In the given below options which word order is in right alphabetical order :
1. Clearing, Close picked sweet scrawny
2. Clearing close scrawny seeet picked.
3. Clearing picked, close scrawny sweet.
4. Clearing, Close, Picked, scrawny, sweet.

102. "Intensely active and vibrant" means......
1. Astrophysicist 2. Buoyant
3. Torso 4. Cliche

103. Fill in the blank with the appropriate form of word. The meetng was ............... by the
1. Draw 2. Guided
3. Succeeded 4. Chaired.

104. They ................. Cheered the team.
1. Both 2. All
3. Little 4. Are

105. Ramesh and his wife are both.................... Use appropriate adjective form to fill the blank.
1. Shorter 2. Shortest
3. Short 4. More short.

106. Synonym of word "Ravine"
1. Drongo 2. Valley
3. Threaten 4. Caress

107. In the given below options, which word is not related to "Monsoon".
1. Downpour 2. Powercuts
3. Mist 4. Overheat.

108"The great stone face" lesson was wrtten by ................
1. Nathaniel Hawthrone.
2. Thomas Hardy
3. Rabindranath Tagore
4. Marjorie Kinnan Rawlngs.

109. A. Sports is a powerful tool
B. The disabled
C. He belives that
D. For rehabilitation of
In the given below options, which is the right order to make a meaningfull sentence.
1. CADB 2. BACD
3. CDAB 4. BDAC

110. Complete the sentence below using the appropriate form of verbs in bracket.
If it ........... (rain) today, we ....... (not) go to the play.
1. Rains, shall not
2. will rain, will not
3. Rains, could not
4. rained, should not.

111. Prophecy means ..........
1. Proverb 2. Prediction
3. Rumor 4. Gossip

112. Which word is more naturally used in the given below sentence ?
Don't worry about the dog. It ........... you.
1. Won't hurt 2. isn't hurting
3. hurt 4. not going to hurt

113. Rani : why are you filling the kettle with water?
Johny : I ............... (make) coffee.
1. am making coffee 2. will going to make coffee
3. am making coffee 4. am going to make

114. 727 యొక్క వర్గం ఒక
1. సరిసంఖ్య 2. ప్రధానసంఖ్య
3. బేసిసంఖ్య 4. ఏదీకాదు

115. ఈ సంఖ్యలో ఏ సంఖ్యల వర్గాలు ఒకట్ల స్థానంలో 6 అంకె ఉంటుంది.
ఎ. 1234 బి. 12796
సి. 52698
1. ఎ, బి మరియు సి 2. ఎ మరియు బి
3. బి & సి 4. ఎ & సి

116.2 కిలో గ్రాముల చక్కెరలో 9 ×106 స్పటికాలు ఉన్నాయి. అయితే 5 కిలో గ్రాముల చక్కెరలో ఉన్న స్పటికాల సంఖ్య?
1. 2.25×106 2. 2.25×107
3. 5.4×106 4. ఏదీకాదు

117. ఒక రైతు వద్ద 20 పశువులకు 6 రోజులకు సరిపడా దాణా ఉంది. అతని వద్ద ఇంకా 10 పశువులు అదనంగా ఉండి ఉంటే దాణా ఎన్ని రోజులకు సరిపోతుంది?
1. 5 2. 4 3. 3 4. 2

118. రెండు ఖండన రేఖల మధ్య కోణం 900 అయితే అవి
1. సమాంతరంగా ఉంటాయి
2. లంబంగా ఉంటాయి
3. ఆంగ్ల అక్షరం వి ఆకారంలో ఉంటాయి
4. ఏదీ కాదు

119. రెండు కరణాల కొలతలు మాత్రమే ఇచ్చినపుడు నిర్మించగల చతుర్భుజం
1. దీర్ఘచతురస్రం 2. రాంబస్
3. చతురస్రం 4. పైవన్నీ

120. ఒక దీర్ఘ చతురస్రం నిర్మించుటకు అవసరమయ్యే స్వతంత్ర కొలతలు
1. 3 2. 4 3. 2 4. 1

121. రెండు సంఖ్యల మొత్తం 95. ఒక సంఖ్య మరో సంఖ్య కన్నా 15 ఎక్కువ అయిన ఆ సంఖ్యల మధ్య నిష్పత్తి ఎంత?
1. 9:11 2. 8:11
3. 7:12 4. ఏదీ కాదు

122. ఒక తరగతి గదిలో బాలురు, బాలికలు 7:5 నిష్పత్తిలో ఉన్నారు. బాలుర సంఖ్య బాలికల సంఖ్య కన్నా 8 ఎక్కువ. తరగతిలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?
1. 48 2. 54 3. 42 4. 40

123. నావద్ద రూ.300/- సొమ్ము 1రూ/-, 2రూ./- మరియు రూ.5/-నాణాల రూపంలో ఉన్నాయి. రూ. 2/- నాణాలు సంఖ్యకు రూ.5/- 3 రెట్లు, మొత్తం నాణాల సంఖ్య 160. ఒక్కో రకం నాణాలు నా వద్ద ఎన్ని ఉన్నాయి?
1. 1రూ./- - 80, 2రూ/- - 60, 5రూ. /- - 30
2. 1రూ./- - 80, 2రూ/- - 60, 5రూ. /- - 20
3. 1రూ./- - 60, 2రూ/- - 60, 5రూ. /- - 20
4. ఏదీ కాదు.

124. ఒక రెండంకెల సంఖ్యలోని అంకెల మొత్తం 9. అంకెలను తారుమారు చేయగా వచ్చే సంఖ్య ఆ సంఖ్య కన్నా 27 ఎక్కువ. ఆ రెండు అంకెల సంఖ్య ఏది?
1. 45 2. 36
3. 18 4. 72

125. అమర్ వయసు అతని కొడుకు వయస్సుకు 3 రెట్లు. 10 సంవత్సరాల క్రితం అతని వయస్సు కొడుకు వయసుకి 5 రెట్లు అయిన అమర్ ప్రస్తుత వయస్సు (సంవత్సరాలలో)
1. 48 2. 60 3. 42 4. 72

126.ఒక భవనంలో 24 స్తూపాకార స్తంభాలు ఉన్నాయి. ప్రతిస్తంభం యొక్క వ్యాసార్థం 28 సెంటీమీటర్లు మరియు ఎత్తు 4 మీటర్లు. స్తంభాలన్నింటి వక్రతలానికి రంగు వేయటానికి ఒక చదరపు మీటర్ కు రూ.8/- చొప్పున మొత్తం ఎంత ఖర్చు అవుతుందో కనుగొనండి.
1. రూ. 1425.50/- 2. 1351.68/-
3. 1375.75 /- 4. 1256.50/-

127. ఒక స్థూపం యొక్క వ్యాసార్థం 7 సెంటీ మీటర్లు మరియు దాని సంపూర్ణతల వైశాల్యం 968 చదరపు సెంటీమీటర్లు అయితే దాని ఎత్తు కనుగొనుము. (సెం.మీ.లలో)
1. 9 2. 15 3. 12 4. 8

128.600 చదరపు సెంటీమీటర్ల ఉపరితల వైశాల్యము గల ఘణం యొక్క భుజమును కనుగొనండి? (సెం.మీ.లలో)
1. 12 2. 20 3. 8 4. 10

129.7మీ. వ్యాసార్థము, 3 ఎత్తు గల ఒక మూయబడిన స్థూపాకారపు ట్యాంకు ఒక లోహపు రేకుతో చేయబడినది. దీనికి ఎంత పరిమాణం గల లోహపు రేకు అవసరం? (చ.మీ.లలో)
1. 396 2. 428
3. 384 4. 440



130. క్రింది వాటిలో సరికాని అంశం?
1. మొదట్లో అమ్మాయిలు అబ్బాయిల కంటే వేగంగా పెరుగుతారు.
2. 18 ఏళ్ల వయసుకు నాటికి బాలబాలికలు ఇద్దరు గరిష్ట ఎత్తుకు చేరుకుంటారు.
3. వ్యక్తుల మధ్య ఎత్తు పెరుగుదలకు శాతంలో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.
1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి బి.సి

- తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్
- టీడీపీ హయాంలోనే అభివృద్ధి
- వైసీపీ నాయకుల విమర్శలను తిప్పికొట్టిన తెలుగు తమ్ముళ్లు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అని వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ జగన్ మోహన్ రెడ్డి అని బనగానపల్లె తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్నారు. గురువారం నాడు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అద్యక్షుడు టంగుటూరి శీనయ్యలు మాట్లాడుతూ వైసీపీ నాయకులు వెన్నుపోటు దినోత్సవం అంటూ జూన్ 4వ తేదీన విమర్శలను తిప్పికొట్టారు. అభివృద్ధికి మారుపేరు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అని రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో పయనిస్తోందని గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి లేక అరాచక పాలనతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను టార్గెట్ చేసుకొని వారి మీద ఎన్నో కేసులు బనాయించి రెండుసార్లు జైలుపాలు చేశారని అలాంటి నాయకులు నేడు మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సొంత తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచి బాబాయ్ గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించింది వైకాపా నాయకులు కాదా అని అన్నారు. నాడు ఎన్నికల్లో హామి ఇచ్చి పెన్షన్లను 5సంవత్సరాలపాటు పెంచుతున్నామంటూ పబ్బం గడపలేదా అన్నారు. అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకేసారి 1000 రూపాయలను పెంచి నాలుగు వేల రూపాయలను అందిస్తున్నామన్నారు. మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రిగా ఎంతో సమర్ధవంతంగా పని చేస్తున్నారని ఇప్పటికే రాష్ట్రాన్ని గుంతల రహిత రోడ్లను నిర్మించారని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే బి.సి జనార్ధన్ రెడ్డిని మెచ్చుకుంటుంటే సదరు వైకాపా నాయకులకు మాత్రం అభివృద్ధి జరగడం లేదనడం ఎంత వరకు సమంజసమన్నారు. బనగానపల్లె పట్టణానికి గతంలో బి.సి జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రింగు రోడ్డు మంజూరు చేస్తే తరువాతి ప్రభుత్వంలో దాన్ని రద్దు చేయలేదా అని ప్రశ్నించారు. బనగానపల్లె ప్రజల ఆరోగ్యం కోసం 100పడకల ఆసుపత్రిని మంజూరు చేయించింది టీడీపీ ప్రభుత్వం కాదా అన్నారు. వైకాపా నాయకులు కేవలం ఆసుపత్రిని నిర్మించి వదిలేశారని అందులో మౌళిక వసతులను కల్పించడానికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పొట్టి శ్రీరాములు సెంటర్ సమీపంలో బ్రిడ్జి పరిస్థితి అధ్వాన్నంగా మారినా వైకాపా నాయకులు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బి.సి జనార్ధన్ రెడ్డి అభివృద్ధి చేయలేదా అని అన్నారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఎంత అభివృద్ధి చేశారో టీడీపీ ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో తాము చర్చకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపులపల్లె సర్పంచ్ ఎడమకంటి బసిరెడ్డి, బనగానపల్లె పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, ముస్లీం మైనార్టీ నాయకులు రాయలసీమ సలాం, కళాం, ఖాన్, ఖాసీం, మురళీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గాన్ని అభినందించిన టీజీ వెంకటేష్


సభ్యులను అభినందిస్తున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అలంపూర్ ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నసత్రం నూతన కార్యవర్గ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఆర్యవైశ్య నిత్యాన్నసత్రం నూతన కార్యవర్గ సభ్యులుగా అలంపూర్ నందు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు ఆర్యవైశ్య కుల పెద్ద మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిలుకూరు రమేష్, గౌరవ చైర్మన్‌గా సిద్ధ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరు నాగరాజు, కోశాధికారిగా ఇల్లూరు వెంకట రామయ్య శెట్టితో పాటు 60మంది సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరందరిని టీజీ వెంకటేష్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అలంపూర్ నిత్యాన్న సత్రం సముదాయంలో నూతన కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామన్నారు. నిత్యాన్న సత్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, నాగేళ్ల రాజగోపాల్, వాయిగండ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**హాజరైన మాండ్ర, ఎమ్మెల్యే గిత్త, పలువురు ప్రముఖులు**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మిడుతూరులోని బ్రహ్మంగారి మఠం వద్ద 40అడుగుల ఏకశిలా అభయఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వైభవంగా గురు పూజ్యులు శ్రీ జులకంటి మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలోకాతా రామచంద్రారెడ్డి, మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నేతృత్వంలోశ్రీ అభయాంజనేయ స్వామి పూజలు జరిగాయి ఈ పూజలను శ్రీకొండ గిరిధర్‌శర్మ, గూడ భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో దంపతులు కాతా పక్కిరెడ్డి , తువ్వా రామ నాగేశ్వర్రెడ్డి , శివ కిరణ్ యాదవ్ కాత కార్తికేయ రెడ్డి ,అభిషేక్ రెడ్డి జయరాం యాదవ్,బచ్చు జగదీష్ దంపతులుపూజ కార్యక్రమం నిర్వహించారు ఉదయం బ్రహ్మంగారి ధ్వజస్తంభప్రతిష్ట మరియు బాలఆంజనేయస్వామి ప్రతిష్ట శ్రీ అభయ ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుండిగణపతి పూజ పుణ్యాహవాచనా మాతృగా పూజ , పంచగవ్య ప్రోక్షణ ప్రాసన


ఏకశిలా విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కలశ స్థాపన యాగమంటపదేవత ఆవాహనము ప్రతిష్ట మూర్తులకు పంచామృతం అభిషేకం మంగళహారతి, అంకురారోహణ ప్రదోష పూజ జలాభిషేకము అగ్ని ప్రతిష్టాపన శాంతి హెూమం తీర్ధ ప్రసాద వితరణలు తదితర పూజలు శ్రీ కొండ గిరిధర్ శర్మ గూడ భరద్వాజ కుమార శర్మ పూజారులు సమక్షంలో పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ కే?మార్థం గ్రామ సంరక్షార్థం పూజ నిర్వహించినట్లు గురు పూజ్యులు జూలకంటి మల్లికార్జున శర్మ పూజలను పర్యవేక్షించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేశారు .ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు కాతరామచంద్రారెడ్డి , మండల టిడిపి కన్వీనర్ కాత రమేష్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూరు తాలూకా టిడిపి చీఫ్ అబ్జర్వర్ దేవర్ల మురళి,బిజెపి నందికొట్కూరు ఇంచార్జ్ చల్లా దామోదర్ రెడ్డి, బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్ , పగిడాలమండలం టిడిపి కన్వీనర్ పలచాని మహేష్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డి యరభం ప్రభాకర్ రెడ్డి భూమా కృష్ణమోహన్ శెట్టి శ్రీనాథ్ రెడ్డి తూవ్వ రామనాగేశ్వర్ రెడ్డి యరబం ప్రమోద్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న టీడీపీ ఇంఛార్జ్‌మాండ్ర,ఎమ్మెల్యేజయసూర్య

# పర్యావరణాన్ని పరిరక్షించి వాతావరణ సమతుల్యతకు పాటుపడాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించి వాతావరణ సమతుల్యతకు ప్రజలు భాగస్వాములై మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, ఫారెస్ట్ కన్జర్వేటర్ కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, సామాజిక అడవుల డిఎఫ్ఓ నాగమునేశ్వరీ తదితరులు పాల్గొని జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజల చేరువకు తీసుకుని వెళ్లి వారిలో చైతన్యం రేకెత్తించి ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. గతంలో నంద్యాల ప్రాంతమంతా చెట్లతో నిండిపోయి ఉండేదని ప్రజల అవసరాలు, అభివృద్ధి నిమిత్తం చెట్లను తొలగించి రహదారులను విస్తరించడం, భవనాలు నిర్మించడం తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని చరిత్ర పునరావృతమై మళ్లీ మొక్కలు



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

పెంచేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి వాతావరణ సమతుల్యతకు తోడ్పాటు అందించాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో నంద్యాల నుంచి ఆళ్ళగడ్డ వరకు చెరువుకట్ట నుంచి మహానంది వరకు రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచాలన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరు పరిశుభ్రత కార్యక్రమాలు పెంచేందుకు ఉత్సాహం చూపాలన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమ సందర్భంగా రాష్ట్రమంతటా కోటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలకాలన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మొక్కలు నాటడానికి శాఖల వారీగా పక్కా ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా చేపట్టే విధంగా చర్యలు


కలెక్టర్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ రాజకుమారి

తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెట్లు తొలగించడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు.

**కలెక్టరేట్, ప్రొహిబిషన్ కార్యాలయాల్లో :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావడం వల్ల పర్యావ రణానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆవరణంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖ ఆవరణంలో 120మొక్కలు నాటడం జరిగిందన్నారు. వాటిని అలాగే వదిలేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని అందించడం ద్వారా భవిష్యత్తులో మంచి నీడనిచ్చి ప్రాణ వాయువును అందిస్తాయన్నారు.



ఇండోర్ స్టేడియంలో మొక్కలు నాటుతున్న సహాయ కమిషనర్ దాస్

**పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఆధ్వర్యంలో :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ మున్సిపల్ కార్యాలయం నుంచి పద్మావతినగర్‌లోని ఇండోర్ స్టేడియం వరకు పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, పౌరులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించే ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పురపాలక సంఘ సహాయ కమిషనర్ దాస్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్, గనుల శాఖ సహాయ సంచాలకులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, ప్రజల పాత్ర, తీసుకోవాల్సిన చర్యలపై ప్రసంగించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో మొక్కలు నాటారు.